రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust https://prajatheerpudaily.com

APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 25 | సంచిక : 21 | హైదరాబాద్ | ఆదివారం 12 జనవరి 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## సోన్‌మార్గ్ టన్నెల్ ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: మోదీ

3

## నేత్ర పర్వం.. తొలి వార్షికోత్సవం అయోధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు



3



## సెల్ఫీ సరదాకు ఐదుగురు బలి విహారయాత్రకు వెళ్లి యువకుల మృతి

2



# పట్నం.. పల్లె బాట

- సంక్రాంతికి సొంతూళ్లకు పయనం
- కిక్కిరిసిన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు
- విజయవాడ హైవేపై వాహనాల బారులు

**హైదరాబాద్:** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరం పల్లెబాట పట్టింది. కుటుంబ సభ్యులతో కలిసి సొంత గ్రామాల బాట పట్టడంతో మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్టాండ్లతో పాటు సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. రైళ్లు, బస్సులు ప్రయాణికులతో నిండి పోయాయి. ఎలాగైనా ఇంటికి

- మిగతా 2వ పేజీలో



## అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పై

# విస్తృత అధ్యయనం

## తొలుత హైదరాబాద్ ఔటర్ లోపల ఏర్పాటు

- దేశంలోనే బెస్ట్ విధానమై ఉండాలి
- విదేశాల్లో అధ్యయనం చేయండి
- విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ఆవిష్కరణ

**హైదరాబాద్:** అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ అధికారుల్ని ఆదేశించారు. విదేశాల్లో దీనిపై పరిశీలన చేసి, దేశానికి ఆదర్శంగా ఉండేలా నివేదిక ఇవ్వాలని చెప్పారు. అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థను తొలుత గ్రేటర్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతంలో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శనివారంనాడిక్కడి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025ని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

- మిగతా 2వ పేజీలో



## మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం..

### కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

**యాదాద్రి:** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని ఆయన విమర్శిం చారు. ఇందిర రాజ్యం పేరుతో అధికా రంలోకి వచ్చి తెలంగాణలో గూండా రాజ్యం చలాయిస్తున్నారని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గూండాలను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న

- మిగతా 2వ పేజీలో



## బాధితులకు చెక్కులు అందించిన టీటీడీ చైర్మన్

**తిరుపతి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా సర్వదర్శనం టోకెన్ల జారీలో ఈ నెల 8న జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ బాధితులకు స్విమ్స్ డైరెక్టర్ చాంబర్‌లో ఏడుగురు బాధితులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిహారం అందజేశారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బాధితులకు పరిహారం అందజేస్తున్నామన్నారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎస్ తిమ్మక్కకు, విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంకు చెందిన పీ ఈశ్వరమ్మకు రూ. 5లక్షల చొప్పున పరిహారాన్ని అందించారు. అలాగే, అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం నరసాపురం గ్రామానికి చెందిన కే నరసమ్మ, పీ రఘు, కే గణేశ్, పీ వెంకటేశ్, చిన్న అప్పయ్యకు రూ. 2లక్షల చొప్పున పరిహారం చెక్కులను అందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఆరుగురు కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు టీటీడీ పాలకమండలిలోని బోర్డు సభ్యులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు నియమించిన రెండు కమిటీలకు సంబంధించి రవాణా తదితర ఖర్చులను టీటీడీ చైర్మన్ సొంత నిధుల నుంచి చెల్లించనున్నారు. రేపటి నుంచి బృందాలు మృతుల కుటుంబాలకు రూ. 25లక్షల పరిహారాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి అందజేస్తాయి. అలాగే, మృతుల

- మిగతా 2వ పేజీలో




## మంత్రి ఆనంపై టీటీడీ మాజీ చైర్మన్ ఫైర్..

### నిరూపించకపోతే రాజీనామా చేయాలని డిమాండ్

**అమరావతి :** ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిపై టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుపతి ఘటనలో గాయపడ్డ వారిని పరామర్శించేందుకు వెళ్లిన వైసీపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాలని డబ్బులు పంచారని, ఆసుపత్రిలో పరికరాలను ధ్వంసం చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయని మంత్రి ఆరోపించారు. ఈ ఆరోపణలను భూమన ఖండించారు. దేవుడి మీద భక్తి ఉంటే సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను విడుదల చేయాలని, లేనిపక్షంలో మంత్రి పదవికి రాజీనామా చేయాలని

- మిగతా 2వ పేజీలో



# 10 లక్షల కోట్ల పెట్టుబడులు

- 1. 85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్
- పూడిమడకలో ఏర్పాటుచేస్తున్న ఎన్టీపీసీ
- రాష్ట్రంలోని అన్ని ఇళ్లకూ సౌర ఫలకాలు
- 5 వేల విద్యుత్ చార్జింగ్ స్టేషన్లు,
- బ్యాటరీ శ్వాపింగ్ సదుపాయాల ఏర్పాటు
- త్వరలో 'హ్యాపీ సండే': చంద్రబాబు

**అమరావతి :** కనీవిని ఎరుగని రీతిలో హరిత ఇంధన రంగంలో రాష్ట్రానికి రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, కంప్రెస్డ్ బయో గ్యాస్, సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ తదితర రంగాల్లో ఇంత భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఇందులో మొదటి భారీ పెట్టుబడిగా విశాఖపట్నం వద్ద

- మిగతా 2వ పేజీలో

# పట్నం.. పల్లె బాట

(మొదటి పేజీ తరువాయి)



చేరుకోవాలనే తపనతో రిజర్వేషన్ లేకున్నా ఇబ్బందులు పడుతూనే జనం సొంతూళ్లకు పయనమయ్యారు. దాంతో హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం నుంచి రద్దీ పెరిగింది. అబ్దుల్లాపూర్‌మెట్ ఓఆర్‌ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపించారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని ఆరు గేట్ల ద్వారా వదిలారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రహదార్ల లోనూ విపరీతమైన రద్దీ కనిపిస్తోంది. సాధారణ రోజుల్లో 35 వేల నుంచి 40 వేల వాహనాలు వెళ్తాయనీ, సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నుంచి లక్షకు పైగా వాహనాలు వివిధ టోల్‌ప్లాజాల ద్వారా వెళుతున్నాయని అధికారులు చెబుతున్నారు. మరో రెండ్రోజుల పాటు నగరం నుంచి రద్దీ ఇలాగే ఉంటుందని భావిస్తున్నారు.

**టీజీఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు**


సంక్రాంతికి ఊరెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) 6,432 స్పెషల్ బస్సులను నడుపుతోంది. వాటిలో తెలంగాణ జిల్లాలకు 1,600 బస్సులు, మిగిలినవి ఏపీ సహా బెంగుళూరు తదితర ప్రాంతాలకు నడుపుతోంది. అలాగే దక్షిణ మధ్య రైల్వే అధికారులు 366 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు జనాలతో నిండిపోగా, కొత్తగా ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి ఏపీలోని నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాలకు ప్రత్యేకంగా 59 రైళ్ళను నడుపుతున్నారు.

**విమాన టికెట్ల ధరలకు రెక్కలు**

సంక్రాంతి రద్దీని క్యాష్ చేసుకునేందుకు విమానయాన సంస్థలు సైతం టికెట్ల ధరలను భారీగా పెంచాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగుళూరు నుంచి విశాఖకు విమాన చార్జీ రూ. 3,400 నుంచి 4,000 వేల వరకు ఉంటుంది. ప్రస్తుతం సంక్రాంతి సీజన్ సందర్భంగా విమాన టికెట్లకు రెక్కలు వచ్చి మూడు నాలుగు రెట్లు పెరిగిపోయాయి. అయినప్పటికీ సొంతూళ్ళకు వెళ్లాలనే తపనతో ప్రయాణికులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రయాణం సాగిస్తున్నారు. శని, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి విశాఖకు కనీస చార్జీ రూ.17,500కి పైగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. సంక్రాంతి పండుగ రద్దీని ట్రావెల్ ఏజెన్సీలు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. సాధారణ టికెట్ ధర కంటే మూడు, నాలు గింతలు వసూలు చేస్తూ అడ్డ గోలుగా దోపిడీ చేస్తున్నాయి. సాధారణ రోజులతో పోలిస్తే, ప్రత్యేక సర్వీసుల పేరిట 50 శాతం చార్జీలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రయివేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు నిండా మునుగుతు న్నారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖ పట్నానికి వెళ్లే ఏపీ స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.4 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.6 వేలకుపైగా పలుకుతోంది. అలాగే సాధారణ రోజుల్లో ఏసీ సీటర్ బస్సుల్లో గరిష్టంగా రూ.1,849 వసూలు చేసేవారు. కానీ ప్రస్తుతం రూ.5,500 ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

## పదవీకాలం పొడిగింపు సరికాదు

**ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ వ్యాఖ్య**



ఏ పదవికైనా సర్వీసు పొడిగింపు సరికాదని, వరుసలో తర్వాత ఉన్న వారికి ఇది ఎదురు దెబ్బనేనని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో శనివారం ప్రారంభమైన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల 25వ జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. పదవీకాలాన్ని పొడిగించడం అంటే కొందరు వ్యక్తులు తప్ప మరొకరు ఆ పదవిని చేపట్టలేరని చెప్పడమేనని, ఇది ఒక కల్పన మాత్రమేనని అన్నారు. దేశంలో ప్రతిభ పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లలో నియామకాలు ప్రాపకం, పక్షపాతంతో జరగవద్దని ఆయన అన్నారు. నిర్దిష్ట భావజాలం లేదా వ్యక్తులతో సంబంధం ఉన్న వారు కమిషన్ చైర్మన్, సభ్యులుగా ఉండొద్దని, ఇలా ఉండటం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీయడమేనని పేర్కొన్నారు. దేశంలో పేపర్ లీకేజీ అనేది పరిశ్రమగా, వ్యాపారంగా మారిందని.. ఈ ప్రమాదాన్ని అరికట్టాలని ఆయన సూచించారు.

## అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పై విస్తృత అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణారావు, జెన్‌కో సీఎమ్‌డీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాంనాయక్, టీజీ రెడ్కో వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీ అనీల తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యుత్ కేబుల్స్‌తో పాటు అన్ని రకాల కేబుల్స్‌ను అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా వివిధ ప్రత్యమ్నాయాలు కూడా పరిశీలించాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ నష్టాలను తగ్గించొచ్చునీ, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టవచ్చునీ, ప్రకృతి వైపరీత్యాల వల్ల విద్యుత్ అంతరాయం వంటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. వచ్చే వేసవిలో విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ఏడాది మార్చి నెలలో రాష్ట్రంలో పీక్ డిమాండ్ 15,623 మెగావాట్లకు చేరిందనీ, ఈ సారి ఆ డిమాండ్ 16,877 మెగావాట్ల కు చేరుతుందని అంచనా వేశామని ఈ సందర్భంగా విద్యుత్ సంస్థల అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, వ్యవసాయానికి, గృహ అవసరాలకు మార్చి నెలలో అత్యధిక డిమాండ్ ఉంటుందనీ, దానికి అనుగుణంగా సరఫరా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరిస్తున్నందున దానికి తగినట్టు విద్యుత్ ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు వస్తే, సమీపంలోని మరో ఫీడర్ నుంచి ప్రత్యమ్నాయంగా సరఫరా చేసే వ్యవస్థను అమలు చేయాలని ఆదేశించారు. ఆదివాసీ గూడేల్లోని ఇండ్లకు సోలార్ విద్యుత్, సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దీనికోసం అటవీ, గిరిజన సంక్షేమ శాఖలతోపాటు ఇతర శాఖలతో కూడా సమావేశమై త్వరలో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. దాని ఆధారంగానే ఆదివాసీ గూడేల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, సోలార్ విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. సోలార్‌తో పాటు ఇతర పునరుత్పాదక ఇంధనంపై ఆసక్తి చూపే కంపెనీలను ఆహ్వానించి, వారికి ఎలాంటి పనులు అప్పగించాలో ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. దీనిపై ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించాలన్నారు. పరిగి వద్ద 400 కేవీ సబ్‌స్టేషన్ మంజూరై, పదేండ్లు అయినా ఇంకా పెండింగ్‌లోనే ఉందనీ, దానికి సంబంధించి పురోగతి నివేదిక ఇవ్వాలని కోరారు. గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనం నిర్మిస్తున్నందున స్టేడియం పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను మరోచోటకి తరలించి, మరింత అదనపు సామర్థ్యంతో మరింత అధునాతన టెక్నాలజీతో నిర్మాణం చేయాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ–2025 పూర్తిగా ప్రయివేటు పెట్టుబడిదారులు, సంస్థలకు అనుకూలంగా ఉంది. ప్రభుత్వ భూములను మార్కెట్ ధరలో 10 శాతానికే కంపెనీలకు దాదాపు 45 ఏండ్లు లీజులకు ఇచ్చేలా ఈ పాలసీలో పొందుపర్చారు. అలా ఇచ్చిన భూములకు రెండేండ్లకోసారి 5 శాతం పెంచుతారు. 2029–30 నాటికి థర్మల్ విద్యుదుత్పత్తి 15,893 మెగావాట్లకు చేరుతుందనీ, 20234–35 నాటికి ఇది 16,966 మెగావాట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. అంటే థర్మల్ ఉత్పత్తి పదేండ్లలో కేవలం1,103 మెగావాట్లు మాత్రమే పెరుగుతుంది. పై కాలానికి సంబంధించి వరుస ఏండ్లలో సోలార్ విద్యుదుత్పత్తి 19,874 మెగావాట్లు, 26,374 మెగావాట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సోలార్ వ్యవస్థాపిత సామర్థ్యం 7,889 మెగావాట్లు ఉంది. అంటే 2034–35 నాటికి సోలార్ విద్యుత్ 18,485 మెగావాట్లు పెంచుకోవాలని నిర్ణయించారు.

# 10 లక్షల కోట్ల పెట్టుబడులు

పూడిమడకలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్టీపీసీ భాగస్వామ్యంతో రూ.లక్షా ఎనభై ఐదు వేల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు కాబోతోందని, దీనికి ప్రధాని మోదీ ఇటీవల శంకుస్థాపన చేశారని వివరించారు. శనివారం ఆయన ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పలు రంగాల్లో కొత్త ఆలోచనల దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్న అంశాలను వివరించారు. ఆయన చెప్పిన అంశాలు సంక్షిప్తంగా....

"పూర్తిగా హరిత ఇంధనంతోనే ఇక్కడ హైడ్రోజన్ తయారవుతుంది. సముద్రపు నీటిని రసాయనిక ప్రక్రియ ద్వారా విడగొట్టి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తారు. ఈ హబ్‌లో రసాయనాలు, ఎరువులు వంటివి తయారుచేసి ఎగుమతి చేస్తారు. హరిత ఇంధనంతో తయారైన రసాయనాలు, ఎరువులకు విదేశాల్లో డిమాండ్ ఉంది. దీనికి పొరుగునే ఉన్న ఎన్టీపీసీ ?థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించడం వల్ల వెలువడే కార్బన్ డై ఆక్సైడ్‌నూ ఈ ప్లాంట్‌లో హైడ్రోజన్ తయారీకి వాడతారు. దీనివల్ల వాతావరణంలోకి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు తగ్గిపోతాయి. సంప్రదాయ విద్యుత్‌తో కాకుండా హైడ్రోజన్‌తో ఉక్కు, అల్యూమినియం తయారుచేయడం వల్ల ఆ సమయంలో వెలువడే వేడి కూడా తగ్గుతుంది. దీనివల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. పర్యావరణాన్ని కాపాడటంలో మన దేశ లక్ష్యాలను సాధించడానికి ఇది ఉపయోగపడుతుంది. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీని టేకోవర్ చేసి గ్రీన్ అమ్మోనియా తయారుచేసి ఎగుమతి చేయబోతోంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ ద్వారా ఉత్పత్తి అయిన పునరుత్పాదక



విద్యుత్‌ను కాకినాడ తీసుకువచ్చి దాని ద్వారా గ్రీన్ అమ్మోనియా తయారు చేస్తారు. ఈ ప్లాంట్‌పై ఈ కంపెనీ రూ.25వేల కోట్లు పెట్టుబడి పెట్టబోతోంది" 'రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. ఒక్కోటీ రూ.130 కోట్ల పెట్టుబడితో పెట్టనున్నారు. వృ?థా భూముల్లో గడ్డి పెంచి దానిద్వారా ఈ కేంద్రాల్లో బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తారు. రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకుంటారు. ఎకరానికి ఏడాదికి రూ.30వేలు కౌలు ఇస్తారు. బయోగ్యాస్ తయారీలో ఉత్పత్తయ్యే వృ?థా పదార్థం ఎరువుగా వినియోగించి భూసారం పెంచడానికి వాడుకొనే వీలుంది. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి" "కుప్పం నియోజకవర్గంలో ప్రతిఇంటి మీదా సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఇళ్లలో విద్యుత్ వాహనాల బ్యాటరీలను చార్జింగ్ చేయించుకోవడానికి బెంగళూరుకు చెందిన సంస్థ ముందుకొచ్చింది. చార్జింగ్ అయిన బ్యాటరీలను విద్యుత్ వాహనాల్లో వినియోగించుకోవడానికి అద్దెకు ఇస్తుంది. విద్యుత్ వాహనాలను వాడేవారు తమ బ్యాటరీలో చార్జింగ్ అయిపోయిన వెంటనే ఈ సంస్థకు దానిని ఇస్తే, ఫుల్ చార్జింగ్ ఉన్న మరో బ్యాటరీ అద్దెకు ఇస్తారు. అలా అవసరం వచ్చినప్పుడల్లా బ్యాటరీలు మార్చుకోవచ్చు. దీనికి ఆ సంస్థ కొంత మొత్తం వసూలు చేస్తుంది. దీనికోసం తమ వద్ద వేల సంఖ్యలో ఉన్న బ్యాటరీలను కుప్పం నియోజకవర్గంలోని ఇళ్లలో చార్జింగ్ చేయించుకొని దానికి ఆ ఇంటివారికి ఆ సంస్థ కొంత మొత్తం చెల్లిస్తుంది. ఆ ఇంటి యజమానికి ఇది అదనపు ఆదాయం తెచ్చిపెడుతుంది. సౌర ఫలకాల వల్ల ఉచిత విద్యుత్ వస్తే దానిని చార్జింగ్‌కు వాడుకోవడం వల్ల అదనపు ఆదాయం వస్తుంది. కుప్పంలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేసి బాగుంటే రాష్ట్రం అంతా విస్తరిస్తారు" "ప్రభుత్వ ఖర్చుతో ప్రతిఇంటికీ సౌర ఫలకాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచనలు చేస్తోంది. సూర్యఘర్ ప?థకం కింద ప్రస్తుతం ఈ ఫలకాల ఏర్పాటుకు కేంద్రం సబ్సిడీ ఇస్తోంది. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ప్రభుత్వం మొత్తం ఖర్చు భరించి వారి ఇళ్లపై సౌర ఫలకాలు ఏర్పాటు చేయిస్తోంది.

## సెల్ఫీ సరదాకు ఐదుగురు బలి

**విహారయాత్రకు వెళ్లి యువకుల మృతి**



**గజ్వేల :** సరదాగా గడిపేందుకు స్నేహితులు చేసిన విహారయాత్ర విషాదాంతమై అంతిమయాత్రగా మారింది. జీవితంలో తీపిగుర్తుగా ఉండాలని తీసుకున్న సెల్ఫీ వారి చివరి జ్ఞాపకంగా మిలిగిపోయింది. సరదా కోసం జలాశయంలో మునిగినవారు తమ కుటుంబాలను తీవ్ర శోకసంద్రంలో ముంచేశారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్‌లో గల్లంతై ఐదుగురు యువకులు మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. జీవితంలో స్థిరపడి తమ బాగోగులు చూసుకుంటారని కలలు గన్న తల్లిదండ్రులు కన్నబిడ్డలు విగతజీవులవడాన్ని చూసి తట్టుకోలేకపోయారు. వారి రోదనలు చూసి అందరి కళ్లు చెమర్చాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌లోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఏడుగురు స్నేహితులు శనివారం సెలవు రోజు కావడంలో సరదాగా గడిపేందుకు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్‌కు వెళ్లారు. తెల్లవారుజామునే తమతమ ఇండ్ల నుంచి బయలుదేరిన వేర్వేరుగా ద్విచక్రవాహనాలపై బయలుదేరినవారంతా ముందస్తు ప్రణాళిక ప్రకారం ఒకేచోట కలుసుకున్నారు. స్కూటీలపై వెళ్తూ సరదాగా సెల్ఫీలు, వీడియాలు తీసుకుంటూ ఆహ్లాదంగా ప్రాజెక్టుకు ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. కొండపోచమ్మ జలాలు, అక్కడి అందాలను చూసినవారంతా మురిసిపోయారు. నీళ్లలో దిగి సరదాగా ఫొటోలకు పోజులిచ్చారు. ఒకరిపై ఒకరు నీళ్లు చల్లుతూ జలకాలాటలు ఆడారు. ఈ క్రమంలోనే మరింత లోతుల్లోకి అనుకోకుండా వెళ్లిన ఏడుగురు గల్లంతయ్యారు. నీళ్లలో మునిగి వారిలో ఆచూకీ లభించకపోగా.. మరో ఇద్దరు అతికష్టంపై సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం తమ స్నేహితులు గల్లంతైన విషయాన్ని వారు 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కానీ, దురదృష్టవశాత్తూ కొన్ని గంటల పాటు వెతికిన తర్వాత శనివారం రాత్రి ఐదుగురి మృతదేహాలు లభించడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరిలో ముషీరాబాద్‌లోని ఇందిరానగర్‌కు చెందిన అన్నదమ్ములు గ్యార ధనుశ్(20), గ్యార లోహిత్(17), బన్సీలాల్‌పేటకు చెందిన చీకట్ల దినేశ్వర్(17), అత్తాపూర్‌కు చెందిన సాహిల్ దీపక్ సుతార్(19), ఖైరతాబాద్‌లోని చింతలబస్తీకి చెందిన ఉప్పల జతిన్(17) మృతిచెందడంతో వారి కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. రాంనగర్‌కు చెందిన మిర్గనిక్ అలియాస్ మృగాంక్, ముషీరాబాద్‌కు చెందిన ఇబ్రహీం సురక్షితంగా బయటపడ్డారు.

## బాధితులకు చెక్కులు అందించిన టీటీడీ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కోసం సంబంధించి వివరాలను సేకరిస్తారు. మృతుల కుటుంబాల్లోని పిల్లలకు విద్యనందించేందుకు వివరాలు సైతం తీసుకుంటారు. తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.5లక్షలు, గాయపడ్డ 31 మందికి రూ.2లక్షల చెక్కులను ఆయా బృందాలు అందిస్తాయి.

## మా కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతాం..

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని విమర్శించారు. దాడులు, గూండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందని అన్నారు.. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. వెంటనే బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలతో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

**పదేళ్లు మేం ఇలాగే చేస్తే పరిస్థితులు ఇట్లా ఉండేవా? : హరీశ్‌రావు**

బీఆర్‌ఎస్ నాయకులు హరీశ్‌రావు కూడా యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని హరీశ్‌రావు తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడుల విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. యథా రాజ తథా ప్రజా అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీకు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా అని కాంగ్రెస్ నాయకులపై హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్‌ఎస్ పార్టీపైన గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉండేదా అని నిలదీశారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో, ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడి నెలకొన్నదని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదని.. తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## మంత్రి ఆనంపై టీటీడీ మాజీ చైర్మన్ ఫైర్..

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. మంత్రి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకోవడానికి టీటీడీ తిరుపతిలో టోకెన్ల జారీ కేంద్రాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా పద్మావతి పార్కులో నెలకొల్పిన కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాటలో 6గురు చనిపోగా మరో 48 మంది గాయపడ్డారు. గాయపడ్డవారిని రుయా, స్విమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌కూ పరామర్శించిన సమయంలో క్షతగాత్రులు వ్యతిరేకంగా మాట్లాడాలని కవర్లలో డబ్బులు పంచారని మంత్రి ఆనం ఆరోపించారు.

# సోన్‌మార్గ్ టన్నెల్ ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: మోదీ

జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో రూ.2,700 కోట్లతో చేపట్టిన 'జడ్ మోడ్' టన్నెల్ ప్రాజెక్టు పూర్తి కావడంతో ఈనెల 13న ఈ టన్నెల్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ టన్నెల్ నిర్మాణాన్ని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇందుకు సంబంధించి పెట్టిన ఒక పోస్టుపై ప్రధాని మోదీ వెంటనే స్పందించారు. టన్నెల్ ప్రారంభోత్సవానికి తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు మోదీ ట్వీట్ చేశారు. టన్నెల్ అందుబాటులోకి వస్తే పర్యాటకం, స్థానికంగా కలిగే ఆర్థిక ప్రయోజనాలను చక్కగా వివరించారని సీఎంను అభినందించారు. టన్నెల్ ఫోటోలు, వీడియోలు చాలా బాగున్నాయని కూడా ప్రశంసించారు. దీనికి ముందు, ఒమర్ అబ్దుల్లా సోన్‌మార్గ్ టన్నెల్ ఫోటోలు, టన్నెల్ ప్రయోజనాలను వివరిస్తూ ఒక ట్వీట్ పెట్టారు. "ప్రధాని సోమవారంనాడు సోన్‌మార్గ్ విచ్చేస్తున్నందున సన్నాహకాలను సమీక్షించేందుకు ఇక్కడ పర్యటించాను. జడ్ మోడ్ టన్నెల్ ఏడాదంతా తెరిచే ఉంటుంది. చలికాలంలో స్థానికులు ఈప్రాంతం విడిచి వెళ్లనక్కరలేదు. శ్రీనగర్ నుంచి కార్గిల్/లెహ్‌కు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. దీంతోపాటు సోన్‌మార్గ్ టన్నెల్ పర్యాటకులకు ఎంతో అహ్లాదం కలిగిస్తుంది" అని పేర్కొన్నారు.




కొండచరియలు విరిగిపడటం, మంచు కారణంగా రాకపోకల సమస్యను దృష్టిలో ఉంచుకుని 12 కిలోమీటర్ల రహదారిని సొరంగ మార్గంలో నిర్మించారు. ఇది సముద్ర మట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంటుంది.



## నేత్ర పర్వం.. తొలి వార్షికోత్సవం అయోధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు

అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ వార్షికోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. యజుర్వేద పారాయణంతో బాలరాముని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు బాల రాముడికి మహాభిషేకం, సరయు నదీ జలాలతో అభిషేకం చేశారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ నెల 11 నుంచి 13 వరకు జరిగే ఉత్సవాల్లో ఆధ్మాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రామ కథ పారాయణం నిర్వహించనున్నారు.




## కూటమితో ఉద్ధవ్ ఠాక్రే కటీఫ్ స్థానిక సంస్థల్లో ఒంటరి పోరుకు నిర్ణయం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమిలో చిచ్చుపెట్టాయి. అంచనాలకు భిన్నంగా దారుణ పరాభవాన్ని ఎదుర్కొన్న కూటమి విచ్ఛిన్నం దిశగా వెళ్తున్నది. ఇందులో భాగంగా కూటమికి దూరం జరగాలని శివసేన(యూబీటీ) దాదాపుగా నిర్ణయించింది. త్వరలో జరగనున్న ముంబై, థానే, నాగ్‌పూర్ మున్సిపల్, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ శనివారం ప్రకటించారు. పొత్తుల వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలకు అవకాశాలు లభించవని, అందుకే ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.



## రాజ్ ఠాక్రే స్నేహితుడు.. ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు: దేవేంద్ర ఫడ్నవీస్

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తమకు స్నేహితుడని తెలిపారు. అయితే శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ఠాక్రేలతో బీజేపీ సంబంధం గురించి మీడియాతో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. 'గతంలో ఉద్ధవ్ ఠాక్రే హితుడు. ఇప్పుడు రాజ్ ఠాక్రే ఒక స్నేహితుడు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు' అని అన్నారు. కాగా, అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఉద్ధవ్ ఠాక్రేను కలవడం గురించి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడనని తెలిపారు. అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తానని అన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించడంపై దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆయన చాలా తెలివైన వారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రచారం చేసిన అబద్ధాలను ఆర్ఎస్ఎస్ ఎలా అధిగమించిందో అన్నది అనుభవజ్ఞుడైన ఆ నేత గ్రహించారని తెలిపారు. శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి కలుస్తారన్న ఊహాగానాలపై మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చని అన్నారు.



## 'ఆప్-దా' నుంచి ఫిబ్రవరి 5న విముక్తి: అమిత్‌షా

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 'ఆప్'ను విపత్తు (ఆప్-దా)గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించినప్పటి నుంచి బీజేపీ నేతలు ఆ పదాన్ని విరివిగా వాడుతున్నారు. కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే కాకుండా ఆయన పార్టీకి కూడా విపత్తేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయే అన్నీ ఆయనకు ఉన్నాయని, ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత అని విమర్శలు గుప్పించారు. శనివారంనాడిక్కడ జేఎల్ఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "జుగ్గి బస్తీ ప్రధాన్ సమ్మేళన్"లో అమిత్‌షా పాల్గొన్నారు. "ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదంటూ స్లమ్ వాసుల ఆవేదన, ఆగ్రహం బీజేపీ ఆలకించింది. మీ సమస్యలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి మోదీ ముందుకు తీసుకెళ్లింది. ఆ సమస్యలన్నింటికీ ఉపశమనం మా మేనిఫెస్టిలో ఉంటుంది. బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారిటీ. 'ఆప్-దా' మేనిఫెస్టో తరహాలా ఉండదు.

## 'ఓటర్ స్కామ్'పై చర్యలు తీసుకోండి.. సీఈసీకి కేజ్రీ లేఖ

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాపై రగడ ముదురుతోంది. న్యూఢిల్లీ నియోజకవర్గంలో 'ఓటర్ స్కామ్' ఆరోపణలపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కు శనివారంనాడు లేఖ రాశారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. నకిలీ ఓట్లు సృష్టించేందుకు బీజేపీ కొత్త మార్గం ఎంచుకుందని సీఈసీకి రాసిన లేఖలో ఆరోపించారు. కేంద్ర మంత్రులు, బీజేపీ నేతల తమ ఇంటి అడ్రెస్సులతో నకిలీ ఓట్లు సృష్టించుకుంటున్నారని అన్నారు. తక్షణం వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆయన కోరారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ అడ్రస్‌తో 33 కొత్త ఓట్ల నమోదుకు అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని సీఈసీ దృష్టికి తెచ్చారు. తక్షణం వర్మ అభ్యర్థిత్వంపై అనర్హత వేటు వేయాలని కోరారు. దీనికి ముందు, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సైతం సీఈసీ అపాయింట్‌మెంట్ కోరుతూ లేఖ రాశారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఎన్నికల జాబితా మానిప్యులేషన్ జరుగుతోందని ఆరోపిస్తూ, వ్యక్తిగతంగా కలుసుకుని వివరాలు తెలియజేసేందుకు తక్షణం అపాయింట్‌మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గత ముదురోజుల్లో సీఈసీకి అతిషి లేఖ రాయడం ఇది రెండోసారి. జనవరి 5న కూడా ఓటర్ల జాబితా అవకతకవలపై చర్చించేందుకు తనకు సమయం ఇవ్వాలని సీఈసీ లేఖ రాశారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 5న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.




## హిందువులపై దాడులు రాజకీయపరమైనవే!




నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. తమపై గత ఏడాదిలో 2,010 మతపరమైన దాడులు జరిగాయని బంగ్లాదేశ్‌లోని హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ ఇటీవల ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదుల కోసం పోలీసులు వాట్సాప్ నంబరును అందుబాటులోకి తెచ్చారని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది.

## కుప్పకూలిన నిర్మాణంలోని భవనం.. శిథిలాల కింద 35 మంది..

ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న భవనం శుక్రవారం ఆకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో శిథిలాల కింద డజన్ల కొద్దీ కార్మికులు చిక్కుకున్నారు. స్టేషన్‌లో సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా రెండంతస్తుల భవనం పనులు జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 35 మంది ఉద్యోగులు ఘటనా స్థలంలో ఉన్నారు.



## భారత్‌లో చొరబాటుకు బంగ్లా స్మగ్లర్ల యత్నం



బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాడ ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. కొందరు అప్పటికే కంచెను దాటుకుని భారత భూభాగంలోకి వచ్చినట్టు గమనించారు.

# మోదీజీ.. రూపాయి పతనంపై ఇప్పుడేమంటారు?

అమెరికా డాలరుతో రూపాయి మారకం విడుదల దారుణంగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వాన్ని శనివారంనాడు నిలదీశారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వాలని అన్నారు. రూపాయి విలువ శుక్రవారంనాడు 18 పైసలు పడిపోయి చరిత్రలోనే తొలిసారి 86.04కు చేరుకుంది. "డాలరుతో రూపాయి మారకం విలువ గతంలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయింది. దేశ చరిత్రలోనే మొదటిసారి రూపాయి విలువ 86.04కు చేరింది. అప్పట్లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు డాలరు మారకం విలువ 58-59గా ఉండేది. ఆ సమయంలో నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రభుత్వ ప్రతిష్టతో రూపాయి విలువను ఆయన ముడిపెట్టేవారు. ఏ దేశ కరెన్సీ కూడా ఇంతలా పడిపోదదని, అంతా తనకే తెలుసునని ఆయన చెప్పేవారు. ఈరోజు ఆయన ప్రధానిగా ఉన్నారు. ఇప్పుడు రూపాయి విలువ రికార్డు స్థాయిలో పడిపోయింది. దీనిపై దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలి" అని ప్రియాంక గాంధీ అన్నారు.కాగా, విదేశీ క్రూడాయిల్ ధరలు పెరగడం, దేశవాళీ ఈక్విటీ మార్కెట్‌లో నెగిటివ్ సెంటిమెట్ ప్రభావం రూపాయి పతనంపై ప్రభావం చూపించిందని ఫోరెక్స్ ట్రేడర్స్ చెబుతున్నారు. డోనాల్డ్ ట్రంప్ జనవరి 20న అమెరికా కొత్త ప్రభుత్వ పగ్గాలు చేపట్టనుండటంతో యూఎస్ అడ్మినిస్ట్రేషన్ ఆంక్షలతో కూడిన వాణిజ్య చర్యలు తీసుకోనుందనే ఊహాగానాల నేపథ్యంలో డిమాండ్ పెరిగి డాలర్ బలపడిందని మరికొందరు విశ్లేషిస్తున్నారు.





## అనాథ ఆశ్రమంలో ఘనంగా ఆర్నార్డ్ జన్మదిన వేడుకలు

**ప్రజా తీర్పు న్యూస్ మంచిర్యాల జిల్లా దండే భూమన్న జనవరి,11,**

శనివారం టీఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎర్రోళ్ల సునీత కుమారుడు ఆర్నాల్డ్ జన్మదిన వేడుకలను శ్రీ సాయి అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ,కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు లు పాల్గొని జన్మదిన వేడుకలలో పాల్గొని ఆర్నాల్డ్ ని అభినందించి,జీవితంలో గొప్ప స్థాయిలో స్థిరపడలని దీవించారు. ఈ సందర్భంగా అనాథాశ్రమ నిర్వహణకు ఒక నెలకు సరిపడా నిత్యాసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్నాల్డ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా జన్మదిన వేడుకలను అనాథ ఆశ్రమంలో జరుకోవటం వారికి నా వంతు సహాయం చేయటం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి సునీత కుమారుడు ఆర్నాల్డ్ ను అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అనుముల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులు కేజియా రాణి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోషిన్ కుమార్ సరిత తదితరులు పాల్గొన్నారు..



## అచీవర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**జనవరి 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల డైరెక్టర్ శ్రీ సి.హెచ్ . వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శ్రీమతి సి.హెచ్. పల్లవి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం జరిగిన సంస్కృతిక కార్యక్రమం లో ,విద్యార్థినీ విద్యార్థులు సంక్రాంతి పాటలతో నృత్యం చేసారు, మరియు గాలి పటాలు ఎగరవేశారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు గారు, సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియ చేసారు.ఈ కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు మరియు హరి దాసు వేషాలు పలువురిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ సి.హెచ్. వెంకటేశ్వర్లు గారు, ప్రిన్సిపల్ శ్రీమతి సి.హెచ్. పల్లవి గారు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



శనివారం రోజున కేంద్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని ఈరోజు కరీంనగర్ లో వారి నివాసం వద్ద కలిసి జిల్లా నాయీబ్రాహ్మణ కార్యవర్గ ప్రమాణస్వీకారానికి రావాలని కోరడం జరిగింది. జిల్లా,నగర నాయీబ్రాహ్మణ కళ్యాణ మండపానికి నిధులు మంజూరు గురించి కోరడం జరిగింది వారు దానికి సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తానని తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం మొండయ్య నాయీ,జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయీ,నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేష్ నాయీ,బీజేపీ.నాయకులు నాగవెల్లి భాస్కర్ నాయీ, జిల్లా యువజన సంఘం కన్వీనర్ సమ్మెట శ్రీనివాస్ నాయీ,నగర కార్య నిర్వహణ కార్యదర్శి నిలుగొండ ఉమా మహేష్ నాయీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**జనవరి 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



ఈరోజు స్థానిక టిఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ గారిని టిజీవో సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్ కార్యదర్శి డాక్టర్ అరవింద రెడ్డి గారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పుష్పగుచ్ఛం మిచ్చి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా టిజీవోల రాష్ట్ర సంఘం ముద్రించినటువంటి 2025 డైరీ మరియు జిల్లా క్యాలెండర్ ను గౌరవ మారం జగదీశ్వర్ గారికి అదేవిధంగా కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి గారికి అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో టీజీవోల సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు సమర్ సేన్ టిజీవోలు సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు లక్ష్మీనరసింహారావు రాంమోహన్ టీఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ సర్దార్ హర్మేందర్ సింగ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు రాజేశ్వరరావు పాల్గొన్నారు...

**జనవరి 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

# పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం

**జగిత్యాల జనవరి 12 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సాగు నీటి సరఫరా మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ కుంగిపోయాయి . దీంతో కాళేశ్వరం ద్వారా సాగు నీరు అందించే భారం ఎస్ ఆర్ ఎస్ పి పై పడుతున్నప్పటికి సాగు నీటికీ ఇబ్బంది లేకుండా పది లక్షల ఎకరాలకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కాళేశ్వరం లోటు కనపడకుండా చర్యలు చేపట్టారు.ఖరీఫ్ లో ఉమ్మడి రాష్ట్రం కన్న ధాన్యం అధికంగా దిగుబడి వచ్చింది.వ్యవసాయం, రైతాంగానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది..బీజేపీ ఏ రాష్ట్రంలో కూడా రైతులకు రుణ మాఫీ చేయడం లేదు. రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదు..రైతులను రుణ విముక్తులను చేసేందుకు రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే.రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు..సాగు యోగ్యమైన భూమి ఎంత మొత్తం అనే పరిమితి లేకుండా, ఏవిధమైన ఆంక్షలు లేకుండా రైతు భరోసా 26 నుండి అమలు చేయనున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అని గుర్తు చేశారు.బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మన్ నిది కింద రైతులకు ఎంత భూమి ఉన్న కేవలం 6000 మాత్రమే ఇస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎకరానికి 12000 ఇస్తుందని అన్నారు.సాగు నీటికి సమస్య లేకుండా, విద్యుత్ కు కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. ధాన్యానికి రు.500 బోనస్ ఇస్తున్నాం. ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రోళ్ళ వాగు ఎనిమిదేళ్లుగా పూర్తి కాకపోవడంతో తో సాగు నీటి సమస్య ఏర్పడింది. సాగు నీటి సమస్యను రైతులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కు దృష్టికి తీసుకు రావడంతో సమీక్షించి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటి విడుదలకు చర్యలు చేపట్టారు.గోదావరి నది పై సుమారు 15 ఎత్తి పోతల పథకం అండగా, గోదావరి లో నీరు లేక సాగు ప్రశ్నార్థకం అయింది.11,946 ఎకరాల సాగు కు నీరు అందించేందుకు ఒక టీ ఏం సీ నీరు అవసరం అవుతుందని, సాగు నీరు విడుదల కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినం.ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, 1టీ ఏం సీ నీరు విడుదలకు కృషి చేసినం. రైతులు నీరు వృథా కాకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి.వరద కాలువ నీరు జగ్గసాగర్ నుండి పెద్దాపూర్ వాగు ద్వారా బోర్న పల్లి వద్ద గోదావరి వద్ద కలుస్తుంది.అధికారికంగా ఒక టీ ఏం సీ నీరు విడుదల చేసీ రైతులకు సాగు నీరు అందిస్తున్నాం..గతంలో బీ ఆర్ ఎస్ ఏం చేశారో గుర్తు చేసుకోవాలి. రోళ్ల వాగు సాంకేతిక లోపం తో తెగిపోయి, వందల ఎకరాల్లో భూములు కోతకు గురి అయ్యింది.ఉపాధి హామీ భూమి లేని కూలీలకు 12000 అందజేయనున్నం.వ్యవసాయ పంటలకు మద్దతు ధర అందజేయడం ప్రభుత్వ బాధ్యత.యాసంగి లో కూడా సన్న రకాలకు రు.500 బోనస్ అందజేస్తాం.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..గోదావరిలో నీరు లేక ఎత్తిపోతల పై ఆధారపడిన రైతులు ఆందోళన చెందడం తో కలెక్టర్ తో సమీక్ష సమావేశమ నిర్వహించి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళినం.రైతులను ఆదుకోవాలని సంకల్పం తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తమ అనుభవం తో పంటల సాగు కు నీటి విడుదలకు ఇంజనీర్లను మెప్పించి, ఒప్పించి నీటి విధులకు కృషి చేశారు.రంగదాముని పల్లి కి ప్రతి సారి జీవన్ రెడ్డి సాగు నీరు విడుదల చేశారనీ గుర్తు చేశారు.రోళ్లేవాగు పూర్తి చేసి ఉంటే ధర్మపురి రైతులు సాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది కాదు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కమీషన్ల పై దృష్టి పెట్టి రైతులను విస్మరించింది.రైతుల విలువైన భూములు లాక్కొని 300 కోట్ల ప్రతిపాదనలు చేసి, కమిషన్ ల కోసం బడ్జెట్ పెంచారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం తూకంలో కోత లేకుండా సేకరించామని, గతంలో బీ ఆర్ ఎస్ పాలనలో నాలుగు ఐదు కిలోల కోత విధించారని విమర్శించారు. ధర్మపురి నియోజక వర్గ రైతులను ఆదుకునేందుకు 11,946 ఎకరాల సాగుకు ఒక టీ ఏం సీ నీటి విడుదలకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుతజ్ఞతలు తెలిపారు.

## కోరుట్లలో సామాజికవేత్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు ఘన సన్మానం

**ప్రజాతీర్పు: కోరుట్ల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికి 17 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయుడని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి, డాక్టర్ వేముల రవి కిరణ్, నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి..

### రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్..

**భీమదేవరపల్లి:జనవరి 11( ప్రజా తీర్పు విలేఖరి)**

శారీరక ధృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని,హన్మకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్,పెద్ది వెంకటనారాయణ గౌడ్ అన్నారు. మండలంలోని ములకనూరు హైస్కూల్ మైదానంలో భీమదేవరపల్లి మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలం స్థాయి.క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెది వెంకటనారాయణ గౌడ్ పాల్గొని టాస్ వేసి ముదటి మ్యాచ్ తో బ్యాట్ పట్టుకుని ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయనకు నిర్వాహకులు శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక,మానసిక దృఢత్వాన్ని క్రీడలు దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి చూసేందుకు క్రీడలు ఎంతో ఉపయ్యోగపడతాయని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,ఓడిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, ఊస కోయిల ప్రకాష్, గజ్జల రమేష్,పోగుల శ్రీకాంత్,డా,ఎదులపురం తిరుపతి, డబ్బా శంకర్,సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.





## సెయింట్ జార్జ్-CBSE విద్యాసంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జనవరి 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE) మరియు రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లి లో గల సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్‌లలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల హరిదాసు వేషధారణ, కీర్తనలు, భోగి పండ్లు, భోగిమంటలు తదితర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మరియు పాఠశాల ప్రాంగణం పల్లెటూరి వాతావరణంతో కల కలలాడింది.విద్యార్థినులకు రంగోలి పోటీలు మరియు విద్యార్థులకు పతంగి (ప్లాస్టిక్ ఫ్రీ) తయారీ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి చైర్మన్ గారు బహుమతులు ప్రధానం చేశారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జనవరి 12 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను వేడుకగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ వేడుకలలో పాఠశాల కార్యదర్శి ఇంజినీర్ కోల అన్నారెడ్డి గారు మాట్లాడుతూ భవిష్యత్తరాల వారికి మన సాంప్రదాయాలు కట్టుబాట్లు పండుగలు గుర్తు ఉండేలా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులతో కలిసి భోగి మంటలు, గాలిపటాలు ఎగరవేసి, సంక్రాంతి విశిష్టతలను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారా యణ, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే .

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 11: శనివారం:**

జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తన నివాసంలో పిఎసిసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్ల పల్లి రాజేశ్వరరావు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరము నియోజకవర్గ ప్రజలందరూ, రైతులు పాడిపంటలతో తులతూగారని. బ్యాంకులు రైతులకు సకాలంలో రుణాలు ఇచ్చి ఆదుకోవాలని చైర్మన్ ను ఈ సందర్భంగా కోరారు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్.

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 11: శనివారం:**

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశివరెడ్డి నీ శనివారం హుజూరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా తో సత్కరించి. శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్.తోపాటు జమ్మికుంట హుజురాబాద్ పట్టణాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా కొలగాని రాజు..

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 11: శనివారం:**

జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షునిగా కొలగాని రాజును శనివారం నియమించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు అదే విధంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి జమ్మికుంట బూత్ అధ్యక్షులు అందరికీ సీనియర్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న కాలంలో నాయకుల సూచనల మేరకు పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి పాల్పడతానని ఈ సందర్భంగా రాజు తెలిపారు.

## కలెక్టరేట్‌లో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 11)**

కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాధల్ని తెలిపిన వారిమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్..

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 11)**



పాట్?లక్? లంచ్?.. ఈ పదం అంటే తెలియని వారుండరు. స్కూల్? మొదలుకుని కార్యాలయాలవరకూ నెలకోసారి లేదా ఏడాదికి ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఒక్కొక్కరూ ఇంటి దగ్గర నుంచి వివిధ రకాల వంటలు తయారు చేసుకుని.. అందరూ కలిసి వాటిని షేర్? చేసుకుంటూ భోజనం చేస్తారు. దీని ద్వారా మనలో పంచుకునే గుణం కూడా పెరుగుతుంది. ఈ విధానాన్నే కాస్త మార్చి భైంసా వాసవి హైస్కూల్ విద్యార్థులు వినూత్న ప్రయత్నం చేశారు. అదేంటంటే.. బడి అంటే చదవడం ,రాయడం, మానసికోల్లాసానికి ఆటలు ఆడుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని చెబుతాం. అదే నిర్మల్ జిల్లా భైంసా పట్టణ కేంద్రంలోని వాసవి హై స్కూల్ మాత్రం వీటన్నింటితో పాటు మరొకటి కూడా నేర్పిస్తున్నారు.సంక్రాంతి పండుగ ఉత్సవాలు సందర్భంగా వాసవి హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.సమాజంలో పిల్లలకు బతకడానికి వంటలు ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. పాఠశాలలో ఏడాదికొక్కసారి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పిల్లలతో వంట ఎలా చేయాలో నేర్పిస్తున్నారు. ఒక్కో తరగతి విద్యార్థినులతో రెండు రకాల వంటలను తయారు చేయిస్తున్నారు. విద్యార్థినిలు క్యారెట్ హల్వా, పాయసం, రవ్వ లడ్డూలు, జొన్నరొట్టెలు, పూరీలు, మిర్చి బజ్జీలు ఇలా రకరకాల పిండి వంటలు చేశారు.చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరీ తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అబ్బురపరిచారు.ప్రైవేటు పాఠశాలల్లో అధికంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే వాసవి హైస్కూల్ భైంసా లో నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా తరగతి వారీగా ఒక్కో విద్యార్థిని రూ.5 నుంచి రూ.30 వరకు పోగు చేసుకుని వారు చేయాలనుకున్న వంటలకు అయ్యే సామగ్రిని కొనుగోలు చేసుకున్నారు.స్కూల్ విద్యార్థులు బడికి వచ్చే సమయంలో ఇంటి నుంచి వంట పాత్రలను వెంట తెచ్చుకున్నారు. పాఠశాల ఆవరణలో తరగతి వారీగా విడిపోయి పరదాలతో డేరా వేసుకుని కాగితాలతో తయారు చేసిన కళాకృతులతో అలంకరించుకున్నారు. వాటి సమీపంలోనే కట్టెల పొయ్యి పెట్టి రుచికరమైన వంటలు చేశారు. పూర్తయిన వంటలను ప్రదర్శనగా పెట్టారు. ఉపాధ్యాయినులు వాటిని రుచి చూసి ప్రశంసలు ఇచ్చారు. ఇంట్లో కనీసం అమ్మకు కూడా సాయం చేయని చేతులు.. తమ పిల్లలు కిచెన్?లోకి వస్తే చేతులు కందిపోతాయేమో అని ఆలోచించే తల్లులు.. వీరు చేసిన వంటలు చూసి మురిసిపోవాల్సిందే మరి. వంటింట్లోకైనా వెళ్లని తమకు.. సులభంగా ఎలా తయారు చేయాలో నేర్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై ఇంట్లో అమ్మకు వంట చేయడంలో సహాయపడటానికి ఇది ఎంతో దోహదపడుతుందని సంబరపడిపోతున్నారు.ఈ ఫుడ్ ఫెస్టివల్ లో వాసవి హై స్కూల్ డైరెక్టర్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు హరి ప్రసాద్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తో సహా విద్యార్థుల తల్లిదండ్రులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయ గోపురానికి పీఎస్ఆర్ విరాళం

**ఎండపల్లి / ధర్మారం, జనవరి 11( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో గల పర్వతాల మల్లికార్జున స్వామిని శనివారం వెల్గటూర్ మండలం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు ( పిఎస్ఆర్) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, యాదవ సంఘం నాయకులు, ఆలయ కార్యవర్గం ఒగ్గుడోల్ల వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో పొనుగోటి శ్రీనివాసరావు పర్వతాల మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయ గోపుర నిర్మాణానికి పొనుగోటి శ్రీనివాసరావు (బాపు)రూ. రెండు లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఆలయ ముందు ధ్వజ స్తంభాన్ని సైతం తన సొంత ఖర్చులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పిఎస్ఆర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల గొర్రెల పెంపకం దారుల సొసైటీ చైర్మన్ ల ఫోరం అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్, సులిగే శేఖర్, తుమ్మల కొమురయ్య,తుమ్మల రాజేశం, దాగెటి శంకరయ్య, కుమార్, అరకుటి లచ్చయ్య, ధ్యాగేటి ఉదయ్, నలిగేటి గట్టయ్య, బుషవేని లక్ష్మణ్, ధర్మారం ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్లా నాయక్, నాయకులు దేవి జనార్ధన్, కొత్త నర్సింహులు, కాడే సూర్యనారాయణ, ఓరెం చిరంజీవి, గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, బొడ్డు రామస్వామి, గెల్లు శేఖర్ యాదవ్, ఎలుక రాజు యాదవ్ , నక్క లక్ష్మణ్ యాదవ్, యాగండ్ల గంగయ్య యాదవ్, లక్కాకుల శ్రీనివాస్, దావుల లక్ష్మణ్, బంద్ర గంగాధర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు





## 19న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభను విజయవంతంచేయాలి,,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జనవరి 19 న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభను విజయవంతం కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ గుర్రాల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ జరిగింది ఇందులో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి, బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు జంగాపల్లి సాయిలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా ప్రశాంత్ మాదిగ, జిల్లా కమిటీ సభ్యులు దండు రాజు మాదిగ, ముత్యాల దానియేలు మాదిగ, సిద్దిపేట మున్సిపాలిటీ ఇన్చార్జి గజపాక ఎల్లన్న మాదిగ, తొగుట మండల అధ్యక్షులు రాంపురం రమేష్ మాదిగ, నారాయణరావుపేట్ మండల అధ్యక్షుడు అశోక్ మాదిగ, అక్బర్పేట్ భూంపల్లి మండల అధ్యక్షుడు సుక్క మనోహర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరు టీయూడబ్ల్యూజే ( ఐజేయు) సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోవాలి.

**రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నక్క లక్ష్మణ్ యాదవ్**

**ఎండపల్లి, జనవరి 11( ప్రజా తీర్పు ప్రతినిధి)**

సమాజంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తమ కలం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం లో చొరవ చూపుతున్న కలం కార్మికుల హక్కులు సమస్యలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు ) సంఘం పోరాడుతుందని ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నక్క లక్ష్మణ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు రాజారాంపల్లి లో టీయూ డబ్ల్యూజే (ఐజేయు)సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నక్క లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరా డేది ఐజేయూ మాత్రమేనని, వర్కింగ్ జర్నలిస్టు లంతా ఐజేయూ సభ్యత్వాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎండపల్లి మండల టియుడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ అధ్యక్షుడు నల్లాల కుమార్, సభ్యులు బాలసాని శ్రవణ్ కుమార్, బొడ్డు రాజేశం, నాగసముద్రాల శ్రీనివాస్, చిలుక సతీష్, గుండ గంగయ్య, ఉప్పు రమేష్ పాత్రికేయులు పాల్గొన్నారు,



## కౌశిక్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు సదానందం..**

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 11: శనివారం:**



హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పట్టణంలో ఏర్పాటుచేసిన.సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డిపైన దాదాపు 30 కేసులు తప్పుడు కేసులు నమోదు చేశారని అసత్య ఆరోపణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య జమ్మికుంట ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... గతంలో కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ను పేలుస్తానని పోలీసులతో వాగ్వివాదం చేశాడు. ఆనాడు అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం కే.సీ.ఆర్. నాయకత్వంలో కేసులు నమోదు చేయడం జరిగింది, కౌశిక్ రెడ్డి హుజురాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికల ప్రచారంలో నియమాలు ఉల్లంఘించినందుకు మరియు శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ఒక శాసనసభ్యులు మాట్లాడే విధంగా కాకుండా అన్ పార్లమెంటరీ విధానం తో ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని,రాష్ట్ర ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు చేసి చట్టాన్ని ఉల్లంఘించినందుకు మాత్రమే తనమీద,తన ప్రవర్తన పైననే కేసులు నమోదు అయినవని. నిజంగా కౌశిక్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు నీపై నమ్మకంతో నిన్ను గెలిపించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించుకుని నియోజక వర్గం కోసం పాటుపడాలని,ఈ సందర్భంగా అన్నారు. బ్లాక్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తప్పదని తెలిపారు. ఎమ్మెల్యే.పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా సదానందం డిమాండ్ చేశారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డీసీఎం డ్రైవర్లకు మరియు యజమానులకు అవగహన

**ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,**

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

నర్సాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. డీసీఎం లో పెద్ద వాహనాలు కావడం వల్ల పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కు చేసుకోవాలని సూచించారు. డీసీఎంలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. దూర ప్రయాణం చేస్తారు సరైన నిద్ర ఆహారం తీసుకొని అవసరమైతే రెస్ట్ తీసుకుని వాహనాలు నడపాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు భార్యా పిల్లలను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని తెలిపారు. అధిక వేగంతో వాహనాల నడపవద్దని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం డ్రైవర్లు యజమానులు సిద్దిపేట ట్రాఫిక్ ఏఎస్ఐలు ఉమేష్, సదాశివరావు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు

**ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట జనవరి 11**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా కమాన్ ప్రక్కనగల తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 218 జయంతి సందర్భంగా వారు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఓబన్న విగ్రహా నిర్మాణం కోసం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ప్రక్కన గల స్థలంలో ఒడ్డెర సంఘం ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షులు గోగుల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన మన నాటి వీరుడు వడ్డెర ముద్దుబిడ్డ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న, ఈయన ముఖ్యంగా బ్రిటిష్ వారి కాలంలో రాయలసీమ ప్రాంతంలో పాలెగాల్ల పోరాటంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. సైరా నరసింహారెడ్డికి సర్వ సైన్యాధ్యక్షునిగా ఉండి బ్రిటిష్ వారిపై విరోచిత పోరాటం చేశారని అన్నారు. ఈ రెండు మూడు రోజులలో నిర్మాణం పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గండికోట రవి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి ,మర్రి శ్రీనివాస్ రెడ్డి , పాతూరి భూపాల్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్ని బాబు, మార్కెట్ కమిటీ వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి డైరెక్టర్ సూడిది రాజేందర్ వడ్డెర సంఘం నాయకులు గండికోట రవి శివరాత్రి శ్రీనివాస్ శివరాత్రి శేఖర్, అరవింద్ యాపకాయల సంతోష్ బత్తుల అశోక్ సూడిద రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో అంబారాణి అంటిన సంక్రాంతి సంబరాలు....!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (సందీప్) జనవరి 11**

పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి రంగవల్లి పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పండ్లు పోసి గాలి పతంగిలు ఎగిరేసి ఉత్సాహ వాతావరణంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఘడియలను మకర సంక్రాంతిగా పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నుముక్కగా నిలిచే రైతుల పండగగా గౌరవించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడాలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని

## రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**




శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట మరియు మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు మేము బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని. ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపాల్ %డ% సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి లు హైకోర్టు జడ్జిని మరియు జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకుచెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట/హుజురాబాద్): జనవరి: 11: శనివారం:**

హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో పట్టణ మరియు మండల పరిధిలోని 169 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందజేసిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 169 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తులం బంగారం కూడా ఇవ్వాలని అన్నారు ఇస్తానని మోసం చేసిన రేవంత్ రెడ్డి, ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని అన్నారు అదేవిధంగా ఎస్సారెస్పీ కాలువ ద్వారా రవి పంటకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై పోరాడుతామని పోరాటం చేసే క్రమంలో కేసులకు సైతం వెనకాడమని అన్నారు రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని మాయ మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని తాను ఎంతటి పోరాడానికైనా సిద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్. సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్. హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి పడదం బక్కారెడ్డి. హుజురాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్. హుజురాబాద్ మాజీ ఎంపీపీ ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డి. వైస్ ఎంపీపీ బండి రమేష్ పట్టణ కౌన్సిలర్లు రమాదేవి సుశీల అపరాధి తిరుమల్ అపరాజ ముత్యం రాజు రమేష్ కిషన్ రెడ్డి కుమార్ పూర్ణచందర్ లతోపాటు మండల నాయకులు మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి కిరణ్ కొండల్రెడ్డి వెంకటేష్ సతీష్ శ్రీనివాసులతో పాటు లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం.

## పెన్షనర్స్ ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.

**జగిత్యాల జనవరి 12 (ప్రజా తీర్పు ప్రతినిధి:).**

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులకు 2025 డైరీలను,క్యాలెండర్లను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,హరి ఆశోక్ కుమార్ చేతుల మీదు గా అందజేశారు. 116 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రిటైర్మెంట్ ప్రయోజనాలుఇచ్చేలా,సీ.వి.పి.మినహాయింపు కోర్టుకు వెళ్లని వారికి సైతం వర్తింపజేయాలని హైకోర్టునుఆశ్రయించామన్నారు. 45 రోజుల్లో ప్రయో జ నాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలుజారీ చేసింద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం విన్నవించగా, సానుకూలంగాపరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, మహిళా కార్యదర్శి బి.కరుణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి యాకూబ్,కార్యదర్శి వీరారెడ్డి,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు ,ఉప్పుగళ్ల మురళీదర్, ఎం.డి.ఇక్బాల్,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.






# సిరిసిల్ల పట్టణంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటుచేసిన స్వర్ణకారులు

**ప్రజా తీర్పు సిరిసిల్ల జనవరి 11**

రాజన్న సిరిసిల్ల పట్టణంలోని క్రికెట్ టోర్నమెంట్ పోటీలను పట్టణ స్వర్ణకారులు ఏర్పాటు చేశారు. పట్టణ అధ్యక్షుడు చెన్నోజి వెంకటస్వామి అధ్యక్షతన కలెక్టర్ బైపాస్ మైదానంలో రెండు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్లు ఏర్పాటు చేసి బహుమతులు అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే రెండవ సంవత్సరం కూడా క్రికెట్ టోర్నమెంట్ వార్షికోత్సవంలో భాగంగా శనివారం ఆదివారం రెండు రోజులు క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే జంటలు 300 రూపాయలు ఇంటర్వ్యూ చెల్లించి క్రీడలో పాల్గొనాల్సిందిగా కోరారు. రెండు రోజులు ఆడిన క్రికెట్ టోర్నమెంట్లో మొదటి విన్నర్ బహుమతిగా 10,1116, రన్నర్ బహుమతి6016 రూపాయల కప్పులను అందజేయడం జరుగుతుందని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ విజయాన్ని సాధించే దిశలో ముందుకు నడవాలని అధ్యక్షుడు వెంకటస్వామి కోరారు. ప్రతి ఆటలో ఓటమి గెలుపు సహజమని కావున గెలిచిన ఓడిన నిరుత్సాహపడవద్దని గెలుపు ఓటమి ప్రతి యువతకు సహజమని అన్నారు. క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించిన వారిలో ప్రధాన కార్యదర్శి వెగ్గలం గోపి,బులియన్ ప్రధానకార్యదర్శి తుమ్మనపెల్లి రమేష్, ఉపాధ్యక్షులు చిలుముల మధు, చొప్పదండి శ్రీనివాస్, పాలకొండ సత్యం, మరియు స్వర్ణకార సంఘ కార్యవర్గం సభ్యులు ఉన్నారు.

# గోశాలకు పశుగ్రాసం అందజేత

**ఎండపల్లి, జనవరి 11( ప్రజా తీర్పు ప్రతినిధి )**

ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన ఏదుల కల్పన - గోపాల్ యాదవ్ దంపతులు ధర్మారం మండల కేంద్రంలోని హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ గోశాలకు ఒక ట్రాక్టర్ పశు గ్రాసాన్ని అందజేసినట్లు ఆలయ వ్యవస్థాపకుడు తాటి పెల్లి ఈశ్వర్ తెలిపారు. అయ్యప్ప స్వామి దీవెనలు, గోమాత కృప ఎల్లప్పుడూ వారి కుటుంబ సభ్యులకు ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుమారులు ఏదుల మణిదీప్, కళ్యాణ్ దీప్ లు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి ఖోఖో విజేత వరంగల్

వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు శనివారం ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన క్రీడల్లో రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన పురుషుల, మహిళల జట్లతో పాటు ఒక పోలీస్ కానిస్టేబుల్ టీమ్ తలపడ్డాయి. శనివారం జరిగిన ఫైనల్స్‌లో పురుషుల విభాగంలో వరంగల్ జట్టు 33-29 తేడాతో రంగారెడ్డిపై గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది. హైదరాబాద్‌కు మూడో స్థానం దక్కింది. మహిళల కేటగిరీలో రంగారెడ్డి టీమ్ 23-18 తేడాతో పాలమూరుపై గెలిచి చాంపియన్‌గా నిలిచింది.

# కోదాడలో రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ టోర్నీ



సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఖ్యాతి పాలడుగు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నారు. బాలబాలికలు, జూనియర్, సీనియర్ ప్లేయర్లు టోర్నీలో పాల్గొంటున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ, వరంగల్, హన్మకొండ తదితర జిల్లాల నుంచి వంద మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. పోటీలను మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, పాండురంగారావు, లక్ష్మీనారాయణరెడ్డి కలిసి ప్రారంభించారు.

# ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్.. జట్టును ప్రకటించిన బీసీసీఐ.. 14 నెలల తర్వాత షమీ రీ ఎంట్రీ..

ఇంగ్లాండ్‌తో స్వదేశంలో జరుగనున్న టీ20 సిరీస్‌కు బీసీసీఐ శనివారం జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్‌తో ఈ నెల 22న ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగనున్నది. ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ 14 నెలల తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి చేరాడు. చీలమండ గాయం కారణంగా నవంబర్ 2023 నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకున్న ఫాస్ట్ బౌలర్ గతేడాది నవంబర్‌లో మధ్యప్రదేశ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో బెంగాల్ తరఫున బరిలోకి దిగాడు. దాదాపు 43 ఓవర్లు బౌలింగ్ చేశాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ లో షమీ తొమ్మిది టీ20 మ్యాచ్‌లు ఆడాడు. క్వార్టర్ ఫైనల్‌లో బరోడాపై రెండు వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో మూడు మ్యాచులు ఆడి.. ఐదు వికెట్లు తీసుకున్నాడు. గత కొద్ది నెలలుగా దేశవాళీ క్రికెట్ ఆడుతున్నా.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేస్తారని భావించినా చోటు దక్కలేదు. తాజాగా సెలెక్టర్లు వైద్య బృందంతో చర్చించి తిరిగి జాతీయ జట్టులోకి తీసుకున్నారు. షమీ టీ20ల్లో 2022 టీ20 ప్రపంచకప్ తర్వాత మళ్లీ జాతీయ జట్టుకు ఆడుతున్నారు. అప్పటి నుంచి మళ్లీ అంతర్జాతీయ స్థాయిలో ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. షమీ 23 టీ20 మ్యాచ్‌ల్లో 24 వికెట్లు పడగొట్టాడు. టీ20 సిరీస్‌లో టీమిండియాకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. వచ్చే నెలలో ఛాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది.



**టీ20 సిరీస్‌కు భారత జట్టు ఇదే..**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకు సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్).

# సాత్విక్ జోడీ నిష్క్రమణ

## మలేషియా ఓపెన్

మలేషియా బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి పోరాటం ముగిసింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్, చిరాగ్ ద్వయం 10-21, 15-21తో కొరియా జోడీ కిమ్‌వోన్ హెూ, సియో సంగ్ చేతిలో ఓటమిపాలైంది. 40 నిమిషాల వ్యవధిలోనే ముగిసిన మ్యాచ్‌లో ఏడో సీడ్ సాత్విక్ జంట స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. వరుసగా మూడోసారి సెమీస్ చేరి టైటిల్‌పై ఆశలు రేపిన ఈ యువ జోడీ వరుస గేముల్లో మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఓడిపోవడం ఒకింత నిరాశ కల్గించిదని, కానీ దీని నుంచి నేర్చుకుని ముందంజ వేస్తామని మ్యాచ్ తర్వాత సాత్విక్ పేర్కొన్నాడు.



# కార్తీక్ జోడీ ఓటమి




వరల్డ్ టూర్ ఐటీఎఫ్ టెన్నిస్ టోర్నీలో భారత యువ జోడీ సాయికార్తీక్‌రెడ్డి, విష్ణువర్ధన్ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన పురు షుల డబుల్స్ సెమీఫైనల్లో కార్తీక్, విష్ణువర్ధన్ ద్వయం 7-6(7-4), 3-6, 7-10 తేడాతో కొరియా జంట యాంగ్‌సియోక్ జియాంగ్, సంగ్ పార్క్ చేతిలో ఓటమిపాలైంది. తొలి సెట్ ను గెలుచుకున్న కార్తీక్ జోడీ ఆ తర్వాత అదే జోరు కొనసాగించడంలో విఫలమైంది. ప్రత్యర్థి పుంజుకుని పోటీలోకి రావడంతో మ్యాచ్‌ను చేజార్చుకుంది.



# గేమ్ ఛేంజర్‌కు షాక్.. టికెట్ ధరల పెంపు, స్పెషల్ షోకు అనుమతి రద్దు

గేమ్ ఛేంజర్ సినిమాకు తెలంగాణ ప్రభుత్వం షాకిచ్చింది. రామ్ చరణ్ హీరోగా, శంకర్ దర్శకత్వంలో వచ్చిన గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ ధరల పెంపు, స్పెషల్ షోలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ ధరల పెంపుతో పాటు మార్నింగ్ స్పెషల్ షోకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం తెలిసిందే. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆ సినిమాకు ఈ వెసులుబాటును రద్దు చేస్తూ తెలంగాణ హెూంశాఖ శనివారంనాడు ఆదేశాలు జారీ చేసింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా తెలంగాణలో ఇకపై సినిమాల మార్నింగ్ షోలకు అనుమతివ్వబోమని ప్రభుత్వం స్పష్టంచేసింది. గేమ్ ఛేంజర్ మూవీ టిక్కెట్ ధరల పెంపు, స్పెషల్ షోలపై శనివారంనాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. బెనిఫిట్ షోలను రద్దు చేశామని చెబుతూ.. ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వడంపై పునరాలోచన చేయాలని సూచించింది.



# మత్తెక్కిస్తున్న మృణాళిని రవి.. చీరకట్టులో ఎంత చక్కగా ఉందో..

ఈ అమ్మడు 2019లో విడుదలైన సూపర్ డీలక్స్ సినిమా ద్వారా సినీరంగం లోకి అడుగు పెట్టింది. ఆతర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. మొదట్లో మృణాళిని రవి సోషల్ మీడియాలో డబ్‌స్మాష్‌తో వీడియోలు చేస్తూ పాపులర్ అయ్యింది. ఆ వీడియోలు చూసిన త్యాగరాజన్ కుమార్ రాజా ఆమెకు సూపర్ డీలక్స్ సినిమాలో నటించే అవకాశం కల్పించాడు. అలా హీరోయిన్ గా మారింది మృణాళిని రవి. ఆతర్వాత వరుసగా హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది మృణాళిని రవి. వరుణ్ తేజ్ నటించిన గద్దల కొండ గణేష్ సినిమాతో పరిచయం అయ్యింది. గద్దల కొండ గణేష్ సినిమాలో బుజ్జమ్మ పాత్రలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో కవ్వించింది మృణాళిని రవి. ఈ అమ్మడు 2019లో విడుదలైన సూపర్ డీలక్స్ సినిమా ద్వారా సినీరంగం లోకి అడుగు పెట్టింది. ఆతర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. మొదట్లో మృణాళిని రవి సోషల్ మీడియాలో డబ్‌స్మాష్‌తో వీడియోలు చేస్తూ పాపులర్ అయ్యింది. ఆ వీడియోలు చూసిన త్యాగరాజన్ కుమార్ రాజా ఆమెకు సూపర్ డీలక్స్ సినిమాలో నటించే అవకాశం కల్పించాడు. అలా హీరోయిన్ గా మారింది మృణాళిని రవి. ఆతర్వాత వరుసగా హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తమిళ్ తెలుగు భాషల్లో ఈ బ్యూటీకి క్రేజీ ఆఫర్స్ వచ్చాయి. ఇక తెలుగులో ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు, మాయ మశ్చేంద్ర, లవ్ గురు సినిమాల్లో నటించింది. అలాగే తమిళ్ లో విశాల్ ఎనిమి, విక్రమ్ కోబ్రా సినిమాల్లోనూ నటించింది. ఇక ఈ అమ్మడు ఇప్పుడు సోషల్ మీడియాతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అందాలు ఆరబోస్తూ.. వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ భామ షేర్ చేసిన ఫోటోలు క్యూట్ గా ఉన్నాయి.



# మాస్ హీరోల సినిమాల్లో నాయికగా పూజా

బ్యూటీ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే, ఈ అమ్మడు తన అందం అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ చిన్నదానికి టాలీవుడ్‌లో అంతగా అవకాశాలు ఏవీ లేవు. కానీ నార్త్‌లో మాత్రం ఈ బ్యూటీ తన సత్తా చాటుతోంది. హీరోయిన్ అంటే ఎప్పుడూ పాటలు పాడుకుంటూ, సున్నితంగా స్టెప్పులేసుకుంటూ కనిపించాలా? రఫ్ అండ్ టఫ్‌గా ఎందుకు కనిపించకూడదు... పక్కన హీరో మాస్‌గా ఉంటే.. హీరోయిన్ సైలెంట్‌గా ఉండాలా? కాసింత వయొలెంట్‌గా ఉన్నా ఫర్వాలేదా? ఆ సంగతేమోగానీ, ప్రస్తుతం పూజా హెగ్డే సైన్ చేసిన సినిమాలన్నిటిలోనూ హీరో మాత్రం యమా వైలెంట్‌గా కనిపిస్తున్నారు. హీరోయిన్ అంటే ఎప్పుడూ పాటలు పాడుకుంటూ, సున్నితంగా స్టెప్పులేసుకుంటూ కనిపించాలా? రఫ్ అండ్ టఫ్‌గా ఎందుకు కనిపించకూడదు... పక్కన హీరో మాస్‌గా ఉంటే.. హీరోయిన్ సైలెంట్‌గా ఉండాలా? ఆ సంగతేమోగానీ, ప్రస్తుతం పూజా హెగ్డే సైన్ చేసిన సినిమాలన్నిటిలోనూ హీరో మాత్రం యమా వైలెంట్‌గా కనిపిస్తున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020